
olume 2 February 1986 Number 2

Vijñāna Saraswati

A Quarterly Oriental Research Journal in Telugu & English





EDITOR

Dr. V. V. L. NARASIMHA RAO, M.A., Ph.D.

Director

108595

విజ్ఞాన సరస్వతి

VIJNĀNA SARASWATI

A Quarterly Oriental Research Journal of
The Andhra Pradesh Government
Oriental Manuscripts Library & Research Institute





EDITOR

Dr. V. V. L. NARASIMHA RAO, M.A.,Ph.D.
Director, A. P. G. O. M. L. & R. I.
HYDERABAD - 500 001.


Volume 2

FEBRUARY
1986

VIJNANA SARASWATI
(A Quarterly Oriental Research Journal in Telugu & English)

Volume 2 Number 2 February 1986

Single Copy : Rs 25/-



Published by
THE ANDHRA PRADESH GOVERNMENT
Oriental Manuscripts Library and Research Institute,
Abids, Hyderabad 500 001, India.

Printed at
MASTER Art Printers
1-1-694/2/A, Gandhi Nagar
Hyderabad-500 380, India.

విషయసూచిక

CONTENTS

ప్రాచ్యలిఖిత గ్రంథాలయంలో ఆధునికయంత్రపరికరాలు

హైదరాబాద్, డిశంబరు 3: "విజ్ఞానశాస్త్ర రంగంలో విప్లవాత్మకమైన మంచి మార్పులు వస్తున్న ఈ ఆధునిక యుగంలో వ్రాత ప్రతుల గ్రంథాలయాల నిర్వహణకు ఆధునిక యంత్ర పరికరాల ఆవశ్యకం ఎంతైనా ఉంది" అంటూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విద్యాశాఖ ప్రధాన కార్యదర్శి శ్రీ పి.వి. రామారావు (ఐ.ఎ యస్) నవంబరు 21న ప్రాచ్యలిఖిత గ్రంథాలయంలో మైక్రో ఫిల్మింగ్ యూనిటు జిరాక్స కాపీయింగ్ యంత్ర పరికరాలకు ప్రారంభోత్సవ సభ అధ్యక్షపీఠం నుంచి ఉద్ఘాటించారు. ప్రపంచంలో ఉన్న తెలుగు గ్రంథాల వ్రాత



ఆంధ్రప్రదేశ ప్రభుత్వ ప్రచార శాఖ కమీషనర్ శ్రీ పి. వి. ఆర్.కె ప్రసాద్ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రాచ్యలిఖిత గ్రంథాలయం, పరిశోధనాలయంలోని ఆఫ్ సెట్ ముద్రణా యంత్రాన్ని ప్రారంభిస్తున్న చిత్రం. విద్యాశాఖ ప్రధాన కార్యదర్శి శ్రీ వి.పి. రామారావు, ఆర్కియాలజీ డైరెక్టర్ డా॥ కృష్ణమూర్తి, ఆం. ప్ర. ప్ర. ప్రాచ్యలిఖిత గ్రంథాలయం పరిశోధనాలయం డైరెక్టర్ డా॥ వి.వి. యల్. నరసింహారావు గార్లను చిత్రంలో చూడవచ్చు.

ప్రతుం వివరాలు సేకరించి వాటికి ప్రామాణికమైన ఒక పట్టిక తయారు చేయడం ఎంతైనా అవసరమని ఆయన సూచించారు.

ప్రాచ్యలిఖిత గ్రంథాలయంలో అమూల్యమైన అనేక గ్రంథాలకు ఆఫ్‌సెట్ కాపీలు తయారు చేసేందుకు ఏర్పాటు చేయబడిన యంత్ర పరికరాలలో ఆఫ్‌సెట్ ముద్రణ యంత్రం కూడా ఒకటి. ఆంధ్రప్రదేశ్ సాంస్కృతిక వ్యవహారాల శాఖ కమీషనర్ శ్రీ పి.వి ఆర్.కె. ప్రసాద్, ఐ ఎ యస్ ఆఫ్‌సెట్ యంత్రానికి ప్రారంభోత్సవం చేస్తూ "ప్రాచ్యలిఖిత గ్రంథాలయంలో పద్నాలుగు భాషలలో సుమారు 22 వేల గ్రంథాలున్నాయని, వీటిలో ఎన్నో అమూల్య గ్రంథాలను ముద్రించే ప్రయత్నం జరుగుతున్నదని, ప్రపంచంలోని పరిశోధక విద్యార్థులకు ఈ గ్రంథాలయం ఎంతగానో ఉపకరిస్తున్నదని ఈ విషయాలన్నీ జన సామాన్యానికి కూడా తెలిపేందుకు ప్రత్యేకంగా డాక్యుమెంటరీ ఫిల్మ్ తయారు చేయించి ప్రచారం చేయించగల" మని వక్కాణించారు.

ఆంధ్రప్రదేశ్ ఆర్కియాలజీ మ్యూజియం డైరెక్టర్ డా. పి. వి. కృష్ణశాస్త్రి ప్రసంగిస్తూ ప్రాచ్యలిఖిత గ్రంథాలయం డైరెక్టర్ డా. వి వి. యల్. నరసింహారావు కృషిని



ఆంధ్ర ప్రదేశ్ విద్యాశాఖ ప్రధాన కార్యదర్శి శ్రీ వి.పి. రామారావు ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ ప్రాచ్యలిఖిత గ్రంథాలయం, పరిశోధనాలయంలోని జిరాక్స్ ముద్రణా యంత్రాంగ విభాగాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం. ఈ చిత్రంలో ఆం ప్ర. ప్ర ప్రచారశాఖ కమీషనర్ శ్రీ పి వి ఆర్.కె. ప్రసాద్, ఆం. ప్ర. ప్రాచ్యలిఖిత గ్రంథాలయం, పరిశోధనాలయం డైరెక్టర్ డా॥ వి వి. యల్. నరసింహారావు గార్లను చూడవచ్చు.

శ్లాఘిస్తూ మన సాంస్కృతిక సంక్షేపమనదగ్గ అనేక గ్రంథాలను డాక్యుమెంట్ చేయించ వల
సిన ఆవశ్యకతను వివరించారు.

ప్రాచ్యలిఖిత గ్రంథాలయం డైరెక్టర్ డా. వి. వి. యల్. నరసింహారావు ప్రసంగిస్తూ ఈ గ్రంథాలయంలో వున్న తెలుగు, సంస్కృతం, ఉర్దు, పారశీకం, అరబ్బీ మొదలైన పద్నాలుగు భాషల్లోని గ్రంథాలలో భిన్న సంస్కృతులకు అద్భుతమైన సమన్వయం సాధించి భారతీయ సంస్కృతి ఉజ్వలం చేయగల శక్తి గ్రంథాలయనికున్నదని ముఖ్యంగా హిందూ మహమ్మదీయ సంస్కృతులను సంలీన చెయ్యగల అమూల్య గ్రంథాలు ఈ గ్రంథాలయంలో ఎన్నో ఉన్నాయని వాటిని ముద్రించి తెలుగులోకి తెచ్చే ప్రయత్నం చేస్తున్నామని విశదీకరించారు.

సభా ప్రారంభంలో గ్రంథాలయ పరిశోధనాలయం తెలుగు పండితులు శ్రీ రాధాకృష్ణ శాస్త్రి అంధ్రులకు స్వాగతం పలికి వేదిక మీదకు ఆహ్వానించగా సంస్కృత పండితులు శ్రీ డి.కె. శ్రీనివాసాచారి వేదపఠనంతో ప్రార్థన చేశారు.

సంస్థ డైరెక్టర్ డా. వి. వి. యల్. నరసింహారావు వందన సమర్పణ చేయటంతో సభ ముగిసింది.

ఆంధ్ర పత్రిక
4–12–1984



26–2–85న సూఫిజమ్‌పై జరిగిన సభలో (ఎడమనుంచి కుడికి)
డా॥ గులామ్ మొహియుద్దీన్ (వక్త) డా. వి. వి. యల్. నరసింహారావు (అధ్యక్షులు)



23-5-85న విదేశాల్లో ప్రాచ్య భాషాశాస్త్రాల అధ్యయనం అన్న అంశంపై
జరిగిన సభలో (ఎడమ నుంచి కుడికి) డా॥ శ్రీధర్‌బాబు (వక్త)
డా॥ వి వి యల్. నరసింహారావు అధ్యక్షులు.

శుకసప్తతి: ఒక పరిశీలనము

డా. ఎం. కులశేఖరరావు

(గత సంచిక తరువాయి)

ఆంధ్రదేశమునందలి గ్రామీణవాతావరణము, కృషీవలులు, వారనుభవించు కష్టనష్టము లిందు సహజముగా వర్ణింపబడినవి. కేవల మూహపై నాధారపడి వర్ణించుటయందుకంటె తాను చూచిన యంశమును వ్రాయుట యం దీతనికి విశ్వాస మున్నట్లున్నది.

శృంగార రసము నాధారముగాజేసికొని కావ్యరచనము చేసిన కదరీపతి విరహమును వర్ణింపక వదలునా ? కాని, యిందు వర్ణింపబడిన విరహము గిగిక, వరూధిని వంటి ప్రబంధ నాయిక లనుభవించినట్టిది కాదు చాల సామాన్యమును సహజమును నైనయట్టిది. ఒక కథలో ఒక పేద బ్రాహ్మణుడు కథానాయకు డైనాడు. అతనికి నాయిక దర్శనము కలుగకపోగా విరహము మాత్రము కలిగినది. అతనికి శిశిరోపచారములు చేయుటకు దాసదాసీజనముగాని, ఊరటకలిగించుటకు విదూషకావి నర్మసచివులు కాని లేరు. అపుడు తనంతట తానే విరహము ననుభవించును. అది యిట్లుండును.

"ఒడిలోన పంచాంగ ముంచుకొన్నది గాన—కెటుపోయె ననుచు నూరెల్ల వెదకు
పనిలేని పని వీధిఁజనుచు గ్రమ్మరు నాత్మ—గృహమంచు నిల్లిల్లు దూఱు
నపుడు భుక్తియొనర్చి యపునషే సంకటి—తింటినా యని యింటతెఱవ నడుగుఁ
గురుచదోవతి గట్టికొని యెవ్వరో యిట్లు—గట్టిపోయిరటంచు గలవరించు
గడియలోఁదెల్లవారె భాస్కరుఁడు గ్రుంకె—జాగుకేలంచు సందెపై సందె వార్చుఁ
గంతుమాయల నుమ్మెత్త కాయ దిన్న—పౌలుపు సారెకు దెల్పు నప్పుడమివేల్పు"

రాజులు గాని, సామాన్యులుగాని వేటాడునపుడు ఈ వేటకాండ్రు జంతువులను సంహరించుట సామాన్యమే. కాని, వేట కొంత ప్రమాదముతో కూడిన క్రీడ. జంతువులను సంహరించు స్థలము మానవుల కనుకూలముకాని అరణ్యము కదా ! అందువలన ప్రమాదములు సంభ

వించుట సహజమే. కాని మన కావ్యకర్తలు జంతువుల మరణమునే వర్ణింతురు. వారు అన్యథా భావింపనుగూడ భావించరు. ఈ కావ్యకర్త ఒక పద్యమును వ్రాసినాడు.

> భటుడొకడు వింటఁ జూరకంటఁ బందినేయ
> మిట్టిపడు మించు మెఱసినట్లట్టె తూరి
> యది భయద ఘుర్ఘురారావ మడర నతని
> రెండు తొడలును వెసఁ గత్తరిలగఁ జంపె.

ఇందు వేటకాడే మరణించుట సంభవించినది. వేటకు వెడలిన రాజుగారు అనేక మృగములను సంపాదించినను, కొందఱు మనుష్యులను కోల్పోక తప్పదు. ఆ యథార్థమును కప్పిపుచ్చని కవి దానినే చెప్పెను. ఇక వేటయం దుపయోగింపబడిన ఆయుధములు చూడుడు. 'వంకులు, గుదియలు, వల్లత్రాళ్లు, మోకులు, బిసలు, మాఱమ్ములు, పెద్దపిండ్లు, పచ్చకట్లెలగురుల్, బలుతు పాకులు, గొడ్డండ్లు, మవ్వంపుటురులు, పాదిగువ్వలు, మోటుపలకలు. పోటు గుంజలు, చిక్కములు, ఉరుల్' మొదలగు సాధనములు కవి తాను స్వయముగా వేటకా డగుటచేత కాబోలు, తనకు తెలిసినవి, తన ప్రాంతపువారు విరివిగా నుపయోగించు సాధనములనే పేర్కొనినాడు. కాని 'పరశుపట్టిసపాశముద్గరా'ది సాధనములను పేర్కొన్నవాడు కాడు.

లోకమున ననేక విధములైన మనుష్యు లుందురు.వారిలో నొక్కొక్క రొక్కొక్క విధముగా నాలోచించు చుందురు. వీరినే మనము భిన్న మనస్తత్త్వము కలవారని పేర్కొందుము. ఇందు మరికొందరు బహు చిత్రముగా నాలోచింతురు. జీవితమును గురించి వారి దృక్పథమే యితరులకన్న భిన్నముగా నుండును. వా రెందు కావిధముగా ప్రవర్తింతురో చెప్పుట మనకు సాధ్యముకాదు కాని, మనస్తత్త్వ శాస్త్రజ్ఞులు కొన్ని కారణములను చెప్పుదురు. ఇట్టి విచిత్ర మనస్తత్త్వము కలిగిన నాయకుడుగల ఒక కథ యీ గ్రంథమునందు వర్ణింపఁబడియున్నది. అది యిట్లుండును. ముల్కినాడను దేశమున విజయ భవనమను పట్టణము కలదు. అందు దృఢవర్మ యను దళవాయి కలడు. అతని ముద్దుల కుమారునిపేరు జయకేతనుడు. గొప్పధైర్య స్థైరశౌ పరాక్రమములు కలవాడు. అందును సుందరుడు. 'నాని దనివార జూడని వనజగంధి—చూచి తలయూచి మెచ్చని సురుచిరాంగి, మెచ్చి విరహార్తి నొందని మీననయన—గలుగ దొకతైన నవ్వీటి చెలులలోన'. ఇట్టి వానికి తగిన వధువును చూచి పరిణయము చేయుటకు తల్లిదండ్రులు సంకల్పించిరి.వారి సంకల్పము జయకేతనునకు తెలిసినది. ఆతనికి వివాహ ప్రసక్తియే నచ్చదు. స్త్రీలతో స్నేహము చేయుట యనగా నాతనికి విపరీతభావ మున్నది. 'ఎక్కడిజోలి ? పెండ్లి

యగు టెట్లు ? సదుఃఖతరాజపంజరం బక్కజమే, సహింపగలనా లలనం గలనైన జూడఁ, దాదృక్కథలాలకించి వినుటెన్నడు లే దిది, మీ రెఱుంగరే, యక్కట ! భామినీజన విహారత మానధురీణు డోర్చునే' యని తాను మానధనుడనని తన మానధనత్వమును ప్రకటించుకొనెను. అంతే కాదు. "కాలకూటజ్వాలఁ గబళింప నగుగాని, యతివలతోడ మాటాడనగునె ? పులుల మీసముల నుయ్యెలలూగనగు గాని-వారిజాక్షుల చెంతఁ జేరనగునె ? దంభోళిహతి సముద్ధతి కోర్వనగుగాని, లేమల పల్కు లాలింపనగునె? బడబాగ్నిఁబిడికిట నొడియంగ నగుగాని—కుసుమ గంధులపొందు గోరదగునె ? కట కటా, మూర్ఖమర్కటకరతలన్యస్థ కల్పతరు సూనమాలికా కల్పు డగుచు—సరసుఁడగు మర్త్యుఁ డంగనాజన మహోగ్ర ఘోరసంసార విషధిలోఁ గూలనగునె!" అని తన నిశ్చితాభిప్రాయమును ప్రకటించినాడు. స్త్రీలతో నింతటి ద్వేష మీతని కెందులకో తలిదండ్రులకు, మంత్రులకు, స్నేహితులకు, మన వలెనే తెలిసినది కాదు. అయినను, మంత్రిమణు లాతని వదల లేదు. గార్హస్థ్య జీవితములోని ధర్మసూక్ష్మములు, సాంసారిక జీవనమునందలి మాధుర్యములు ఆతనికి వివరించి, వివాహము చేయుటకే నిశ్చయించిరి. ఇక తప్పించుకొనుట సాధ్యముకాదని భావించిన జయకేతనుడు 'చనియెద నిక నొక్క వింత దేశమునకు, భామాజనంబుల మోముఁ జూడ నోపలేనని" జనపాలునకు, జననీ జనకులకుం జెప్ప కతడు పాండ్య భూమండలమునకు వెడలి పోయెను. అచట ఒక ఉద్యానమున విడిదిచేసినాడు. కాని ప్రపంచమున స్త్రీలులేని చోటుండదు కదా ! ఉద్యాన పాలకుని పుత్రి యాతని చూచినది. అతని రూపు రేఖా విభ్రమాదులను గురించి తండ్రికి చెప్పినది. ఆతడు పాండ్య జగతీశ్వరునకు విన్నవించినాడు. అతడు జయకేతనుని యొద్దకు వెడలి 'ఓవత్స నిను మనంబున-భావింపగ సార్వభౌమ పర్యాయ శుభశ్రీవిభవము గననయ్యెడు-నీవెవ్వరి వాడవయ్య ? ' అని ప్రశ్నించినాడు. కల్ల, కపటము తెలియని జయకేతనుడు నిజవృత్తాంతమును చెప్పెను. ఇది విని 'పెండ్లి యొల్ల మను జాడ్యమతుల్గలరే జగంబులన్' అని విభ్రాంతుడైనాడు. తలిదండ్రులు గాని, స్నేహితులుగాని, చేయని సహృదయమైన పనిని పాండ్యరాజు చేసెను. అతనిని లాలించి 'ఒక వేఱు నిమిత్తము గల్గియున్న నెమ్మనమున సంశయింపక క్రమంబున నా కెఱుగంగఁ జెప్పుమా !' అని పలికినాడు. ఇదివర కెవరికిని తెలియని రహస్యమును జయకేతనుడు చెప్పెను. 'పూర్వమొక రాజహంస యుండెను. దానికి రెప్పవలె నెల్లప్పుడు కలిసియుండి కాపాడుచుండెడు భార్య కలదు. ఆ హంస మిథునము దాంపత్య సౌఖ్యము ననుభవించుచుండెను. ఒకసారి భర్త యగు రాజహంసము కాంచన కమలములుగల ఒక సరస్సును దర్శించుటకు తన చెలికాండ్రతో వెడలెను. ఆచట సౌందర్యమునకు ముగ్ధుడై కొంత కాలము క్రీడించెను. చెలికాండ్రు క్రమముగా తమ యిండ్లకు వెడలిపోయిరి.

క్రీడా నిమగ్నుడైన యీతనికి మాత్రము కొంచె మాలస్యమైనది. చెలికాండ్రు తిరిగి రాగా తన నాథుఁడు రానందుకు పెంటి హంసము విరహార్తిని పొందినది. అంతేకాదు; 'అమ్మ నేఁజెల్ల; నెవ తెయో యవలనొక్క-కొమ్మ నా ప్రాణవిభు నేలుకొనియెనేమొ? కాక యుండిన ననుజేరకయున్నె? యని ప్రలాపించి కనుమూసె నాక్షణంబ' ఆ వార్త విన్న పురుషహంసము, విరహముతో విలపించి కొంత కాలమునకు కన్నుమూసి, తిరిగి మనుష్యజన్మమున జయకేతనునిగా నవత రించెను. కాని, పూర్వజన్మ స్మృతి యుండుటవలన తన పెంటిపై గల మోహము వదలని కారణముగా దానినే స్మరించుచు అన్యకాంత పరిగ్రహణము చేయకున్నాడు. ఇది తెలిసికొన్న పాండ్యరాజు మారు మాటాడక వెడలిపోయినాడు.

కాని కథ అంతటితో ముగిసినదికాదు. పాండ్యరాజు కుమార్తె శాలికయను యువతి జయకేతనుని రూప సౌందర్యాది గుణములను విని విభ్రాంతయై 'నలవిభుఁడు జయధ్వజుడే నావిభుడంచు' దలంచినది. దానికితోడు 'వలపులతేడు కెంపుజిగివంపు మొగంపు పటాణినూకి కన్నులుగల వింటనప్పుడు వినూత్న శరావలు లేసి'నాడు. ఈ వార్త రాజుగారిదాక చేరిలి నది. అదియెట్లునసాధ్యముకాదని యథార్థము తెలిసిన రాజు భావించెను. విచారించెను. కాని మృదులవాణియను అంతఃపుర పరిచారిక యొకర్తె శారికా జయకేతనులకు వివాహము గావించు టకు ప్రయత్నించి, జయకేతనుని యొప్పింతునని చెప్పినది. సరే—తన ప్రయత్నము ప్రారం భించినది కూడ. ఒకనాడు రాజకుమారిని చక్కగా నలంకరించి జయకేతనుడు నివసించియున్న ఉద్యానమున ప్రవేశించినది. అతనికి వినిపించునట్లుగా, రాకుమారి వచ్చుచున్నదని ప్రకటించి నది. అందరందుండి తొలగిపోవలెనని యాదేశించినది. అమె యెదుట పెండ్లివార్త తేవలదని యజ్ఞాపించినది. దానికి కారణముకూడ వివరించినది. పూర్వజన్మమున హంసియగునామె, భర్తతో తాత్కాలిక విరహమును పొంది అతడు 'ఒండొక మగువం దగులుకొని మఱచెనొకో' యని ప్రాణములు విడిచెననియు చెప్పినది. ఇది జయకేతనుడు వినెను. అతని స్త్రీ వైముఖ్య మెటు పోయినదో! 'వినినంతఁ బెన్నిధానమును గనుగొన్న దరిద్రుఁబోలి ఘనుఁడా జయకేతను డల తలోదరీమణి తన సొమ్మని' తలచినాడు. రాజును నాతడు వేడుకొనుటయు, నాతడు సమ్మతించి వివాహము చేయుటయు నవ్వలికథ. 'మును నేనొనర్చు నేరము - మనమున కెంచంగ దగదు మగువా' యంచు నాత డామెను ప్రార్థించుటతో కథ ముగియును.

పూర్వజన్మ వృత్తాంతము మాట యెటులున్నను, హంసి కథపై నాతనికి విశ్వాస మున్నది. హంసివంటి భార్య తనకు లభించునా యనియే తొలుతనుండి యాతని సందేహము.

ఆ సందేహమును దీర్చుట కెవరును ప్రయత్నించనేలేదు. మృదులవాణి ప్రయత్నించి సఫలయైనది అనగా, జయకేతనుని మనమున కనుగుణముగా నామె ప్రవర్తించి పరిస్థితి ననుకూలింపచేసినదన్నమాట. ఎంతటి మనోదార్ఢ్యము కలవాడైనను, పరిస్థితులు అనుకూలించినపుడు లొంగిపోక తప్పదను పద్ధతి యట నన్వయించినది. కళాపూర్ణోదయమున సుగాత్రికి శాలీనుడు వశమగునట్టిదే యీఘట్టముకూడ. భేద మేమైన నుండవచ్చునుకాని, నాయకుని మనస్తత్త్వము నాధారము జేసికొనియే యీకథలు నడిచినవి. కథయంతయు చెప్పితిని కావున దీనిలోని యింకొక యంశము మీకు తెలిసియే యుండును. అసభ్య శృంగారము నామమాత్రము కూడ నిందులేదను విషయమే యిది. ఇట్టి కథలును శుకసప్తతి యందుండగా కదరీపతి యసభ్యములైన కథలనే వ్రాసినాడని యెట్లందుము?

కావ్యము నాశ్రయించియుండు నవరసములందు హాస్యరసము కూడ నొకటి. నాటకకర్తలీరసమును పోషించి ప్రేక్షకులను వినోదింపజేయుటకు కొన్ని పాత్రలను, ఘట్టములను సృష్టించుకొనుచుందురు. కాని, కావ్యకర్త లీయంశమున నంతటిశ్రద్ధ వహించినట్లు కాన్పించదు. మిక్కిలి హాస్యగాడుగా ప్రసిద్ధికెక్కిన తెనాలి రామకృష్ణుని వంటి కావ్యకర్తకూడ ఎచ్చటనో తప్ప హాస్యము జోలికిపోలేదు. కదరీపతి విశాల కథాసంచయముండి యుండుట వలననేమి, స్వయముగా హాస్యమునకు స్థానమును కల్పించవలెనని భావించుటచేనేమి, కొన్ని సందర్భములందు ఈ రసమును పోషించెను. కావ్యగతమైన వేశ్యలు సుందరీమణులే. వీరి విలాస విభ్రమములకు విటులు లోనగుట వింతకాదు. కాని సంకటమంతయు వేశ్యమాతల వలననే. వీరు విటుల పాలిట పండ్లచెట్లమొదట ముండ్లకంపల వంటివారు. వేశ్యాసుందరి నధీనము చేసికొనవచ్చునేమోకాని, ఆమె తల్లిని స్వాధీనము గావించుకొనుట కష్టతరమైనపని. విటులకు వేశ్యమాత యిట్లు కన్పించునట.

"దాని నుతియింపఁదరమౌనె? తాటకా వ — ధూటి తల్లియొ, పూతన తోడబుట్టొ,
శూర్పనఖ మేనగోడలో, చూడ లంకి — ణీ తనూజయో యనగ వన్నియకు నెక్కె."

చదివినప్పుడు చిరునవ్వు తెప్పించు ఉపమానములామె స్వభావమును వ్యక్తము చేయగా దాని చేష్ట విన్నప్పుడు రూపము ప్రత్యక్షమై హాసమే కలిగించును.

"గూనిపీ పనరాదు కోలమూతినిజాచు — గౌడిపె మో మనరాదు గొడగసాగు
బొకిమో మనరాదు పగసాటి బెదరించు — నొంటిపల్లనరాదు కంటగించు,

నరపెంౘ్రడు కనరాదు నాడెల్ల జగడించు — వాటు గా లనరాదు చేటుదెచ్చు.
చెవుడనగారాదు చేటయెత్తుక వచ్చు — గ్రుడ్డికన్ననరాదు గొట్టుసేయు,
వెఱ్ఱియనరాదు పైబడి వెక్కిరించు — కామిడనరాదు మొగమున గంటువెట్టు
పెంకి యనరాదు పట్టి గుంపెనలుసేయు — ముద్ది యనరాదు గ్రుద్దు నయ్యొద్దు మొద్దు".

ఇన్ని అపలక్షణములు దాని స్వరూపమున కలవని చెప్పి, దానికి నిజము చెప్పిన సహించని అవగుణముకూడ కలదని హాస్యప్రధానముగా కవి చెప్పియున్నాడు.

ఇది భావగతమైన హాస్యము. శబ్దగతమైన హాస్యమును చేయుటయందును ఈ కవి నేర్పరియే. ఒక పేద బ్రాహ్మణునికి ఒక గోపస్త్రీపై ప్రేమజనించినది. కాని, ఆమెను చూచుటకుగాని, చూచిన మాటాడుటకుగాని యవకాశము లభించెడిదికాదు. ఈతని నామె చూచినప్పుడు నమస్కారముచేయుట, యాతడు ప్రతినమస్కారము చేయుట — ఇదియే వారికిగల పరస్పర సంబంధము. ఇట్లుండగా ఎటులో ఈ పేదవిప్రుడు ఆమె సాన్నిధ్యమును - నీలాటి రేవులో సంపాదించినాడు. తరుణమును విడువక తన మోహమును వెల్లడించినాడు. పాప మీ బాపనికేమి కలదు? రాజ్యమా? సంపదలా? వైభవమా? అయినను త్యాగమునకు మాత్రము వెనుకాడిన వాడుకాదు. ఆమెతో నిట్లుపలికెను.

"పట్టెవర్ధనము నీపాదాబ్జములు సోక — మ్రొక్కినగాద షే ముద్దుగుమ్మ
జందెము ల్నీ గుబ్బచను లంటగా గౌగి — లించిన గాదషే మించుబోడి
వేల్మి వేల్చినచేత వెసనీకు వక్కాకు — లిచ్చిన గాదషే యిందువదన
వేదము ల్గడు చదివిన నోట నీమోవి - యానినగా దషే యబ్జవదన
యింతకంటెను నన్ను నీవేమిసేయు — దనుచు నొండాడవేని ప్రియంబుగంట
నీవు తెచ్చిన కడవలో నీళ్లదెమ్ము — ధారవోసెద నావిప్ర ధర్మమెల్ల."

పాత్రోచిత భాష, దానికి తగిన భావము, తన వెఱ్ఱితనము, అమాయకత్వము— ఇవన్నియు గూడిన నీ పద్యము విన్నప్పు డా గొల్ల పడుచుకు వలెనే మనకును నవ్వుపుట్టించును. ఇట్టి వింకను చూపించవచ్చును.

కవి, కావ్యము నెంతటి యాలంకారికముగా తీర్చినను, కొన్నిచోట్ల యదార్థ విషయమును చెప్పకుండుట సాధ్యముకాదు. అలంకారములపై మక్కువ కలవారు, స్వాభావికముగా

వర్ణించియు, దానిని స్వభావోక్తి అలంకారముగానే భావించిరి. అనగా దానికి అలంకారస్పర్శ కలిగించిరి. ఈ కట్టుబాట్లకు లొంగని కవులు కొందరు వీని నధిగమించి వాస్తవికముగా కొన్ని సందర్భములందైన రచన చేయుట కుపక్రమించిరి. అట్టివారిలో కదరీపతి కూడ చేరును. గార్హస్థ్యమును గురించి యీతని మాటలు వినుడు.

"ఎంత దుఃఖమైన నింటికి వచ్చి యి - ల్లాలిమొగము చూచినపుడె తలగు
నిది యెఱింగి కాదె ఋషులు వశిష్ఠాదు—లును సభార్యులగుచు వినుతి గనిరి.

భార్యల విధులలో నీపను లీకాలమున చేరకపోయినను, పూర్వకాలపువాడు కాబట్టి కదరీపతి యిట్లు వాస్తవికముగా చెప్పెను. "ఒడలంట కొప్ప పిసుకం—గడిదెకు వేన్నీళ్లనీయ గంధము వెట్టగా, పడక యమర్పగ, చేతికి—విడెమీయగ భార్యకార వేఱొక లగునే"

ఇందలి విషయము కొట్టవచ్చినట్లు మనకు కాన్పించినను, నాటి యథార్థమే యిది.

నానారుచిరార్థసూక్తియగు నన్నయభట్టు తన కావ్యమున ప్రారంభించిన వేళ యెట్టిదోకాని, ఆనాటి కవులందరును, సందర్భమున్నను, లేకున్నను, కొన్ని సూక్తులను లోకముపై విసరుట తమ విధిగా భావించిరి. ఇట్లు చేసి కావ్యమునకు ఉపదేశమును, ఒకప్రయోజనముగా వారు స్వీకరించినట్లును ప్రకటించిరి. ఈ విషయము శుకసప్తతికర్తయు వెనుకాడ లేదు. కొన్నిసూక్తు లుదాహరించదగినవి. ఇది రాజనీతికి సంబంధించినది.

"దొరయైన యతడు మరచియు—పరభూమికి బోవరాదు పనిగల్గినచో
నురుతర నిజభటయుతుడై —యరుగంగగు లేకి యున్న యాపదలొదవున్"

ఇవిలోక వ్యవహారమునకు సంబంధించినవి.

"కలిగినప్పుడెల్ల చెలువుని చెంగట - నడగి మడగి యుండు టరిదికాదు
చేరి లేమియప్పు డారీతినుండెనా-యది పతివ్రతా జనాగ్రగణ్య"
"…. …. కల్మివోవ, వెన్వెంటనే వోవునే మఱి వివేకము లోకములోని వారికిన్"
"ప్రాణవిభు దల్గిన కార్యము చేయవచ్చునే"

స్త్రీలను గుఱించి యా నాటి వారికి మంచియభిప్రాయము లేదు. సుమతి శతకకారుని వంటివారుకూడ స్త్రీ సంబంధకముగా సదభిప్రాయమును వెలిబుచ్చలేదు. అయినను, వారి యీ

దృష్టి వేశ్యలకే సీమితముగా భావించితిమేని, స్త్రీలపట్ల వారు సంకుచిత దృష్టి కలవారుకారను నంశము తేలును. ఇచ్చకములు గలిగిన స్త్రీలను గురించి కదరీపతి యిట్లు చెప్పినాడు.

> ''జలదముల కింతకలిగిన కలుగనిమ్ము - కమలనేత్రల మదికి నిలుకడలులేవు
> కావున వధూటికల యిచ్చకంబులెల్ల — విశ్వసించిన మగవాడు వెఱ్ఱివాడు''
> ''బిసరుహనయనలు మాయా-గ్రసరల్ మరివారి పొందుగారాదె కదా
> యసమాన మనీషాఢ్యులు - పసియింతురె యాడు ప్రతిమ వ్రాసినయింటన్''

ఇవి నిత్య సత్యములు కాకపోయినను, ఆనాటి సామాజికుల యభిప్రాయ మిం చిమిడి యున్నదేమోయని మన మూహించవచ్చును.

ఈ వ్యాసాంతమున నింకొక్క యంశము చెప్పవలసి యున్నది. క్రీ.శ. 17వ శతాబ్దమునాటికి, అనగా కదరీపతి కావ్యము వ్రాయునాటికి భారతదేశమున, అందును దక్షిణమున తురుష్కుల ప్రభావ మధికమైనది. దానితోబాటు, వారి భాషలైన ఫార్సీ, అరబ్బీ, కొంత వరకు ఉర్దూభాషల ప్రభావముగూడ వచ్చినది. తత్పరిణామముగా నీ కావ్యమున అనేక అన్యదేశీయ పదములు కాన్పించును. దునేదార్ (జూదుడు) దట్టి, నఫరువాడు (సైసు) పసుల (ఫసీల్) గోడలు, పాపోసు, బురుసీసు (దుప్పటి) ముఖాములు. ముసైదు, సిరాజులు (షీరాజు పట్టణపు వస్తువులు) సామ్రాణి తేజులు (సమరాన్ ప్రాంతపు గుఱ్ఱములు) హిజారు (లాగు) రుమాలు, వజీరు, వంటి వనేకపదము లిందున్నవి.

ఈ విశేషమును చూడగా, కదరీపతియను నీ రాజకవి తాను కవిరాజు అనిపించుకొనుటకు తగియున్నా డనిపించును.

జక్కన విక్రమార్కచరిత్రలో సమకాలిక సాంఘిక విశేషములు

డా. నీరజాచక్రవర్తి

(గతసంచిక తరువాయి)

వివాహమునాటి భోజనమును జక్కన చవులూరునట్లు వర్ణించెను. కన్నులు జిగేలుమను రాజాన్నము, ఉపమింపరాని సద్యోఘృతము, అమృతోపమానములైన పిండివంటలు, పప్పు, కమ్మని పదార్థములు, బహుపాకరుచులైన పాయసములు, తగు వాసనా వాసితములైన పచ్చళ్లు, వడియగట్టిన యానవాల పెరుగు, సరస మధుర రసావళి సముదయములు, పంచసార సమంచిత పానకములు, ఊరగాయలు, కమ్మని కస్తూరి నెత్తావికైవుచేసినచల్లని యుదకములు, ఇవన్నియు నానావిధ భోజనమున నుండెను.[87] మరియు పచనరచనారంజితములైన బహువిధ మాంసవ్యంజనములును, రసికరసనాతపఃఫలంబులగు పరిపక్వ ఫలంబులు నుండెను.[88] జక్కన తెలుగుకవియగుటచే పప్పు, పచ్చళ్లు ఊరగాయలు, పాయసములతో తెలుగుదనమును గుమ్మరించెను. కళావతియను పాతాళరాజకుమార్తె విక్రమార్కుని 'షడ్రసోపేతమైన చతుర్విధాన్న పానాదులం బరితుష్టుంజేసి' నది.[89]

వివాహమునకు వెనుకవైదర్భుడు గజాశ్వరత్నాభరణములు, నయనానందారవిందాక్షులను, నవవస్త్రావళులను అరణమిచ్చెను.[90] అప్పగింతలు, ఉపదేశములు ఆనాడు నుండినట్లు గానవచ్చును. అనంగవతి భర్త వెంటపోవునపుడు తల్లికి నమస్కరింపగనే, యామె కుమార్తెనక్కున జేర్చుకొని, యోదార్చుచు, విక్రమార్కుని గుణగణములను బొగడినది. ఆతనికి పట్టపుదేవియగు ననంగవతి సకలరాజన్యకాంతలు కొలువ కొలువుండవలెనని, పతి కనుసన్నలలో మెలగుచు, నాతనికి హితుల నెరిగి గౌరవించుచుండవలెనని, మదిలో పతినే దైవముగ తలంచు చుండవలెనని, నాతడే భామ కేడుగడగ భావింపవలెనని బోధించెను.[91]

---

87. 4-188 88. 4-189

89. 6-34 90. 4-190 91. 4-196

మణిమయ కవాటము లుండెను.[110] అభ్యంతరమందిర నిర్మాణముండెను.[111] ఒక్కొక్కచో మందిరములకు కనక కుడ్యము లుండెను.[112] చంద్రకాంత శిలాసౌధ చంద్రశాల లుండెను.[113]

దేవాలయ ప్రాంగణములందు స్ఫటికమణికుట్టిమము లుండెడివి. ప్రసిద్ధులగు సిద్ధుల, నవనాథుల చరిత్రములు వర్ణములతో చిత్రరువులుగ లిఖింపబడుచుండెను.

ఇవన్నియు బరికింప నాటిజనుల విలాస జీవనము, రసికత యెంతయు వ్యక్తమగు చున్నవి.

ఆయుధములు — విక్రమార్క చరిత్రమందు కొన్ని యాయుధములు మాత్రమే పేర్కొన బడినవి. ప్రాస, పట్టిస, పరిఘ, క్షుర, చర్మ, బాణ, బాణాసన, తోమరములు;[114] అత్తళము, శూలము, కత్తులు, బల్లెములు కుఠారములు;[115] కెంపుటరిగె[116] వాడుచుండిరి. ఆయుధములు సైతము నవరత్నాదిఖచితములు.

ఇతరవిషయములు — జక్కనకు తరువాతి కాలమునందే వివాహమున మాంగల్యధారణము వాడుక లోనికి వచ్చినట్లున్నది.[117]

గర్భిణులైన స్త్రీలు ఏది కోరినను ఇచ్చుట, వారిని సంతోషపెట్టుట యీనాటి వలెనే యానాడు నుండెను. చంద్రగుప్తమహీశుని భార్య లంతర్వత్నులుగ నున్నపు డాతడు వారితో పులిజున్నును సేదుకన్నును దెమ్మనినను దెచ్చువాడ, ప్రియమైనవి యెల్లను జెప్పుడంచు

---

110. 6-34 111. 6-105 112. 4—219
113. 7—138 114. 2—240 115. 4—98 116. 6—74
117. 1. "పంచవదనుని కను జేగురించెనేని
తక్షణంబున తమ యాంధ్ర తాళ్లు తెగవె" (కాశీ. 7—60)
2. హరుడు హాలాహలముఁ బానముచేయు ఘట్ట మిది —
కం. "మ్రింగెడువాడు హరుండని
మ్రింగెడిదియు గరళమనియు మేలని ప్రజకున్
మ్రింగుమనె సర్వమంగళ
మంగళ సూత్రంబు నెంత మది నమ్మినదో"
(భాగవతము 8-241)

బల్కుకు, పంతము నొక్కరీతిగాగ ననెను,[118] పులిజున్నును,[119] ఏదుకన్నును సాధారణ లభ్యములుగావు. ఇట భార్యల తృప్తుల జేయుట కర్తవ్యము గాన నట్లు పల్కుట యుచితమే!

సంతానమునకు యథావిధిగ జాతకర్మము చేసెడివారు. చంద్రగుప్తుడు నల్వురు పుత్రులకును జాతకర్మ క్రమానుసారము గావించి, వారి వారి నక్షత్రముల జన్మసమయముల ప్రకారము నామకరణము జేసెను. [120]

అంజనము వేయుట[121] వాడుకలో నుండినట్లున్నది. భర్తృహరికి వేద వేదాంత మర్మములన్నియు 'నంజన మబ్బిన వానికిన్ ధరాక్రాంతములైన పెన్నిధులు గన్నులకుం బొడచూపుకైవడి' నాత్మలో గోచరించెనట! [122]

శకునములు, దుర్నిమిత్తములను ప్రజలు నమ్ముచుండిరి. విజయపాలుడు వేటకు బయలుదేరుచుండ, కొన్ని దుర్నిమిత్తములు కానవచ్చెను. పరిజనము వారించినను వినక వేట కేగిన విజయపాలుడు శాపగ్రస్తుడయ్యెను. [123]

ఆంగికములగు శుభసూచనములు, అనుకూల సమీరసంచారములు, నానా దర్వాది మంగళ ద్రవ్య[124] సందర్శనములు, అవనీసురాశీర్వాదములు, పుణ్యాంగనల సేసలు — యివన్నియు నైన వెనుకనే విక్రముడు యుద్ధమునకు బయల్వెడలెను. [125] ఆయా కార్యములపై ప్రజలకు గల నమ్మకము వెల్లడియగుచున్నది.

యుద్ధాదులు, కార్యసిద్ధికై వెడలునపుడు తగిన ముహూర్తములలోనే యా యా పనుల నారంభించుట జరుగుచుండెను. విక్రమార్కుడు శక నరపాలునిపై దండు వెడలునపుడు

118. 1-169; 119. ''అడవిలో సీతమ్మకాయె వేవిళ్లు, పులిజున్ను మనసని పురుషు నితోజెప్ప" - స్త్రీల రామాయణపుపాటలు. ఇందు పులిజున్ను ప్రసక్తియున్నది.

120. 1–172, 173, 183.

121. అంజనము — ఇది కాటుక. ఆరు విధములు. శబ్దకల్పద్రుమము.

122. 1–192. 123. 3–74.

124. మంగళకరవస్తువులు 50 అని వాడుక. శబ్దకల్ప. పంచమ భా. పు. 2

125. 4—55

మౌహూర్తికోత్తంసులు నిర్ణయించిన 'నిశ్చితవేళన్' బయలుదేరెను.[126] నేటికిని శుభాశుభ సూచకములగు నీ శకునముల నమ్ము జను లుండనే యున్నారు.

ఎవరైన నొకరిని జూచుట కేగునపుడు రిక్తహస్తములతో బోరాదను నియమము పాటింప బడెను. రాజును జూచుట కేగిన చెంచురాజు రాజుకు వన్యములైన కానుక లిచ్చెను.[127] సదానంచుడను సిద్ధుడు విక్రమార్కుని కడకు వచ్చినపుడు కాన్కగ నొక రత్నమిచ్చి దీవించెను.[128]

కాలక్షేపమునకు కథలు చెప్పుకొనుట వారికి పరిపాటి. ఇది విక్రమార్కుని యలవాటు గూడ. తానేర్చిన విద్యను దీపస్తంభము, కర్పూర కరండము, సువర్ణ కలశములపై ప్రయోగించి, యతడు కథలు చెప్పించెను.[129]

స్త్రీలకు సరులు గ్రుచ్చుట, చిత్తరువులు వ్రాయుట, చిలుక పెండ్లిండ్లు చేయుట, నాట్యగానాదులు, వీణావాదనము[130] మొదలైనవి కాలక్షేపములు. మరియును

"ఆశాగజాకృతు లలవడ జనులకు
జూపవచ్చిన బహురూపులనగ...." (1—85)

అనుటవలన కాలక్షేపమునకై బహువిధములగు రూపధారణములతో నాటకాదులు ప్రదర్శింపబడుచుండెనని తోచును.

కార్యారంభమునకు ముందు కార్యనిర్వాహకులకు తాంబూలాదు లిచ్చి సత్కరించుట యుండెను. సిద్ధన మంత్రి జక్కనకు కావ్యము వ్రాయుటకు ముందు "సవినయంబుగా గనక మణిభూషాంబర తాంబూలంబు లొసగి"[131] గారవించెనట!

"నిరవధిక భక్తి రసాతిశయ ప్రాణోపహార సమర్పణ మహావీరవర శిలా ప్రతిరూపంబుల వలనను"[132] అని పేర్కొనబడుటచే, భక్తు లుద్రేకమున ప్రాణముల నుపహారములుగ

---

126. 4—49 127. 2—124
128. 6—6 129. 6—39, 7—5, 8—3.
130. 4—147 131. 1—29 132. 2—51

సమర్పించుటయు, వారిని మహావీరులుగ పరిగణించి శిలలు స్థాపించు వాడుకయునుండెనని వ్యక్తమగుచున్నది.

విక్రమార్కుని వివాహసందర్భమున వధూవరు లిర్వురును "సహజరీతి పుష్పశరుడు త్రాసునదూచి ప్రియముతో బంచిపెట్టినట్లు" కూర్మి వహించిరట.[133] దీనిని బట్టి త్రాసు వాడుకలోనున్నట్లు తెలియును.

ఇప్పటివలె నప్పుడును జపమాల వాడుకలో నుండినది. వాగ్రమణికి "పటికంపు జపమాల''ను జక్కన కేలనుంచినాడు.[134]

తనకాలమునాటి నాణెములలో మూడు రకములను జక్కన పేర్కొనెను. మాడలు,[135] నిష్కములు,[136] సౌన్నాటంకములు.[137]

తరుణరంభాదళ, అంబోజదళ, తాళవృంతములను వీవనలుగ నుపయోగించిరి.[138] వేరొకచో 'చెంబట్టు సురటి' అని గలదు.[139] అనగా 'వస్త్రువిసనకర్ర'[140] అని యర్థము. వలయాకారములో చేసిన పట్టువస్త్రము – పట్టువీవన యన్నమాట.

క్రొత్త వస్తువులను బూజించుట, అవి వచ్చిన సందర్భమున దానధర్మాదులు, హోమములు జేయుట మొదలగునవి యుండెను. ఇంద్రుడు తనకు కానుకగ నిచ్చిన ద్వాత్రింశత్సాలభంజికారంజితమగు దివ్యసింహాసనము నధిష్ఠించుతరిని, విక్రమార్క భూపాలుడు శ్రుతిమతమున పురోహిత సమ్మతముగ పుణ్యాహవాచనపూర్వకముగా జలజబాంధవ ముఖ్య సకల గ్రహముల కభిమతమగు హోమ మాచరించెను. అన్నదానాది సమస్తదానములను బ్రాహ్మణ ప్రతతి కొసగెను. ఆ గద్దె కుచితములగు షోడశోపచారముల నతిభక్తితో జేసెను. పౌరవృద్ధ పుణ్యాంగనాపాణిపద్మముక్త మౌక్తికసముజ్జ్వ లావతంసుడై యాసింహాసనము నధిష్ఠించెను.[141]

---

133. 4–138 134. 2–27 135. 1–21, 2–18
136. 4–201 137. 6–100 138. 4–159
139. 6–67 140. శబ్ద రత్నాకరము పుట. 793
141. 2–95

రాజును గాంచుటకు సామాన్య జనులు వచ్చినను వారికి రాజదర్శన మతి సులభముగ లభ్యమగుచుండెను. ఒకానొక చెంచుల నాయకుడు రాగా, భటు డతనిని "నృపాలు పాలికిం బొచ్చెములేక తోకొనుచు'' బోయెనట. [142]

ధనవంతులైనవారు దానధర్మాదులు, సంఘసేవ చేయుట పరిపాటి. పురందరు డను వైశ్యపుత్రుడు భూదానాదులను, తిలధేనువులాదిగ గల దాన దశకమును, దక్షిణాదులను బ్రాహ్మణుల కిచ్చెను. పెద్ద చెరువుల ద్రవ్వించి ప్రజలకు నీటి వసతులు గల్పించెను. నిరుపేద విప్రుల రావించి వృత్తుల నొసగుచుండెను. [143] దీనివలన నిరుద్యోగ సమస్య విక్రమార్కుని కాలమునను నున్నదనియే జక్కన యభిప్రాయముగ భావింపవలసి యున్నది.

విక్రమార్కుడు దేవీస్తుతిలో "లోకరక్షామణే" [144] అనుటవలన రక్షరేకుల వలె పగడములు, నవరత్నాదులు, మణులు కట్టుకొను నాచార ముండినదన వచ్చును.

అపస్మారమునకు పలువిధములగు వైద్యములు, మంత్రతంత్రాదు లుండెడివి. విజయపాలుని యపస్మారము నివారింప దేవ, భూదేవతా సమారాధనలు జరిగినవి. మణి మంత్ర తంత్ర క్రియలు, నానావిధ భూత బలి విధానములు, మహాదానములును జేయబడినవి. [145]

తాపనివారణమునకు చల్లని పదార్థములు వాడిరి. పచ్చకర్పూరము, చెంగలువల పాన్పు, గొజ్జగి నీటితేట, చందనపంకము, సన్నగావి వలిపంబులు, [146] అణిముత్తెపు పేర్లు, చేమంతి రేకులు, [147] తరుణరంభాదళాంభోజదళ తాళ వృంతములు, [148] కమ్మపుప్పొడి, బిసకాండ కాండములు, [149] చల్లని పన్నీరు, పువ్వుతేనియ [150] మొదలైనవి తాపనివారణౌషధములు.

"వాకట్టు [151] విడిపింపవచ్చిన వెజ్జు'' అనుటచే వాకట్టనున దొకటి యుండెనని, దానిని వైద్య సహాయమున, భూతవైద్యుల సహకారముతో విడిపించుచుండిరని స్పష్టమగుచున్నది. చేతబడి వంటిది ప్రచారములో నుండె ననవచ్చును.

---

142. 2—124 143. 2—165 144. 2—59
145. 3—107 146. 1—138 147. 1—139
148. 4—159 149. 4—160 150. 4—162
151. a) 5—3
b) వాకట్టు. మూలికామంత్రములచే చేయు వాగ్బంధన క్రియ. శబ్ద రత్నా. పుట. 702,

రాచస్త్రీలు సంగీత నాట్యాది లలితకళలే గాక, యుద్ధాదులను గూడ నేర్చిరి. కామ మంజరి, ధనుర్విద్యా చతుర.[152] విలాసవతియు సకలకళా పారీణయే,[153] అనంగవతి సంగీత సాహిత్యవిద్యా నైపుణ్య.[154]

మధుసిక్తమైన శ్రీఫల సమితిని హోమమున వ్రేల్చుట చిరకాలవాంఛల నెరవేర్చు కొనుటకు చేయుచుండిరి.

ఎదురు మేనరికము జరుగుచుండెను. ధనగుప్తుడు మేనమామ కుమార్తె యగు రాగతరంగిణి నుద్వాహమయ్యెను.[155]

'కరసాన బట్టినట్టి రత్న పుత్రిక.'[156] —రత్నములను సానబట్టుటకు చక్రాకారముల సానను వాడెడివారు.[157]

'అలుపులు వారెడు అనురాగ రసలీల'[158] చెరువులో నధికముగ నీరున్న, నది వేరు దిశలో ప్రవహించుటకు ప్రత్యేకమైన దారి కల్పింతురు. అదియే అలుపు. ఆ నాడిట్టి నీటి పారుదల యున్నదనుటకు పై పద్యమే నిదర్శనము.

పూజా సమయమున నగరుగుగ్గులు ప్రముఖ ధూపములు వేయుచుండిరి.[159] కోరికలు తీరినంతనే స్వర్ణాది లోహములను దానధర్మాదులకై యుత్సవములకై దేవాలయ ప్రాంగణము లలో కలశములతో తెచ్చుచుండిరి.[160] దేవతలకు సమర్పించు పూజాదికమున సవ్యాపసవ్యాంగ ప్రదక్షిణములగు సాష్టాంగ దండ ప్రణామములు నుండెను.[161] నూట యెనిమిది సార్లు సాష్టాంగ ములు పురందరుడు చేసెను.

'చేనికి గట్టిన వెరబొమ్మ'[162]— యనుటవలన నాడు చేలకు వెరబొమ్మలు కట్టుచుండిరని తెలియును. మృగములకు, పక్షులకు భయము గల్గించు నాకృతి వెరబొమ్మ. దీనికి జడిసి యవి పొలములోనికి ప్రవేశింప లేవు.

---

152. 6—88 153. 7—136 154. 4—20
155. 7—92 156. 1—157
157. శబ్దరత్నా. పుట 153 158. 1—122
159. 2—51 160. 2—206 161. 2—207
162. 2—169

"ఎంత పాపాత్ముడైన మహీసురుండు
హింస కర్హుడు గాడని యెరిగి యెరిగి........" [163]

పై పద్యము వలన బ్రాహ్మణు డెంత దుష్టుడైనను శిక్షార్హుడు కాదని వ్యక్తమైనది.

శరణన్నవారెంతటి దుర్మార్గులైనను, వారి కాశ్రయ మిచ్చుటయు నుండెను. విజయ పాలుని కాశ్రయమిచ్చిన యెలుగు పులితో—

"శరణు వొందిన రక్షింప జాలి యుండి
మనుప కుండిన కంటె కల్మషము గలదె?" [164]

యమటచే నిది సువ్యక్తము.

సామంత రాజులు చక్రవర్తి కోడిన తమ పిల్లల కారాజు పేరు పెట్టుట, యేటేట కప్పము లిచ్చుట, పుత్రులను రాజులకు గిరవులుగ పుత్తెంచుట, కన్యలను కానుకలుగ నిచ్చుట చేయుచుండిరి. [165] ఇందుచే నేటివలె గిరవులుంచు వాడుక యానాడున్నట్లు విదితము.

విక్రమార్కచరిత్రమున నష్టాదశ వర్ణనలలో నొకటి యగు మధుపాన వర్ణనము లేదు. కాని, దోహదక్రియల సందర్భమున కల్లు త్రాగుటయున్నది.

"పొగడ బుక్కిటి మధువున బ్రోదిసేయదు" [166]
"పొలతి పుక్కిటికల్లు పొగడపై నుమియు" [167]

తోటలలో, పొలములలో ధాన్యాదులకు, ఫలములను పాడుచేయుటకై వచ్చు శకము లను దరిజేరనీ కుండుటకై బాలలు పాటలు పాడుచుండిరి. [168] స్త్రీలు కూడ నింద్రజాలము నేర్చి యుండిరి [169]

జల విహార సందర్భమున 'కరయంత్ర ధారలు' అనుటచే వసంతోత్సవము గూడ చేయబడు చుండె ననుకొనవచ్చును. [170]

---

163. 3–64 164. 3–94 165. 4–60
166. 1–133 167. 8–64 168. 4–39
169. 5–34 170. 5–36

నిర్దోషులు నిజము చెప్పుటకు ప్రతిజ్ఞలు చేయుచుండిరి. సత్యనిరూపణ మీ శపథము లచే స్పష్టమగుచుండెను. పామును బట్టుట, విష్ణుపదము ముట్టుట, గుండమున మునుగుట, నిప్పున బడుట — ఇట్టివి యా ప్రతిజ్ఞలు.[171]

''కందము రాసినవాడే కవి

పందిని వేసినవాడే బంటు....'' అనునది లోకోక్తి. అకాలమున పంది వేట చాల ప్రసిద్ధము. పంది పొలముల, తోటల, ప్రజలను నాశము చేయును. దానిని సంహరించుట ముఖ్యము గనుక, విక్రమార్క చరిత్రమున రెండుతావుల నీ పందివేట యున్నది.[172]

"అరిజన పాలకానన తృణాంకుర వృద్ధి" - శత్రు రాజులు యుద్ధమున నోడిన, గడ్డి కరచుట పరాజయమునకు చిహ్నము. విక్రమార్కుని ప్రతాపవహ్ని యట్టిది.[173]

ప్రభాత వర్ణన సందర్భమున జక్కన ''వింత రుచిం గలిగించు తమ్ములమ్ములు'' అనెను.[174] దీనిని బట్టి తమ్ములము వేసికొనుట వాడుకలో నుండి యుండును.

విక్రమార్కుని వివాహ సందర్భమున విడిది గృహమును వర్ణించుచు జక్కన "రంభాస్తంభ సంభావనానంద నందన మాలికా విలస నంబును"[175] ఇది వందన మాలికయై యుండవచ్చును. అనగా ద్వారమునకు తోరణముగ పూలదండలు కట్టుట.

ఆనాటి వ్యాపారస్థుల లక్షణములు, ధన విషయమున వారవలంబించిన పద్ధతులు నిట్లున్నవి

లోభులగు వణిగ్వరు లుండిరి.[176] కట్టక, కుడవక ధనమును దాచిరి[177] త్యాగ భోగములు విశృంఖలవృత్తి చేయకుండిరి. ఎవ్వరైనను జేసినను, తమ వణిక్కుల వర్తనము మీరవలదని హితబోధ జేయుచుండిరి.[178] జాతి వర్తనముల జాడలే యనుకరింపవలెనని వారి మతము.[179] అలవెరుగక ఖర్చు పెట్టరాదని, యవసరమున్నంత మాత్రమే వ్యయించుట

171. 5–170 172. 3-77; 2–132 173. 2–71
174. 2–106 175. 4–130
176. 2–160 177. 2–163 178. 2–166

వారి పద్ధతి. [180] కాటుకను తుడుచునంత జాగ్రత్తగా వ్యయించిరి. చీమలవలె నిసుమంతలు పుట్టలిడి, మేరు సమానముగ జేయవలెనట. [181] ఇట్టి యభిప్రాయము లానాటి వర్తకులవి మాత్రమే కాదు; నేటికిని ఇట్టివా రున్నారు.

ఇట్లు జక్కన విక్రమార్క చరిత్రమున ఆనాటి సాంఘిక పరిస్థితు లనేకములు మనకు తెలియు చున్నవి. ఇందు వలన ప్రతిప్రబంధమును పఠించి, ఆయాకాలములనాటి విశేషములను దెలిసికొనవలెనను జిజ్ఞాస కల్గుననుటలో సందియము లేదు.



179. 2–168 180. 2–169 181. 2–170

విఘ్నేశ్వర కల్యాణము

శ్రీ ఎం. భాగయ్య, ఎం.ఏ

మన దేశాన్ని క్రీ. శ. 17వ శతాబ్దంలో డచ్చివారు, బ్రిటిషువారు, ఫ్రెంచివారు వర్తక వ్యాపార నిమిత్తం స్థావరంగా ఏర్పరచుకొన్న రోజులవి. వర్తకాధిపత్యం కోసం కొన్ని పోరాటాలు సాగినవి. వివిధ ఐరోపా వర్తక సంఘములవారు ఇండియాలో వర్తకాధిపత్యం స్థాపించాలని ఒకరితో ఒకరు పోటీపడసాగిరి. పోర్చుగీసువారికి డచ్చివారికి, పోర్చుగీసు వారికి బ్రిటిషువారికి, డచ్చివారికి బ్రిటిషువారికి పరస్పరం అంతః కలహాలు, యుద్ధాలు, కుతంత్రాలు సాగినవి. పోర్చుగీసు, డచ్చివారి స్థావరాలు ఇండియాలో పోయినవి. ఫ్రెంచి బ్రిటిషు వర్తక సంఘాల మధ్య క్రీ.శ. 1744–1763 కాలములో ముమ్మరంగా పోరాటములు సాగినవి .వీటిని కర్ణాటక యుద్ధాలు అనవచ్చును.

ఈ మధ్యకాలము అనగా క్రీ.శ. 1735–36 (37)లో తంజావూరు నేలిన మహారాష్ట్ర మహారాజు ఏకోజీ. ఇతడు ఒకటి - రెండు సం॥లు రాజ్యంచేసినట్లు చరిత్రాధారం ఉంది. ఇతడు కవి, విద్వాంసుడు, సంగీత, సాహిత్య పోషకుడు. కాలచక్రము వక్రీభవించి నాయక రాజుల పాలన మంతరించిన తరువాత తంజావూరురాజ్యం భోసల వంశము వారి చేజిక్కినది. ఈ వంశం వారిలో ఏకమహారా జొకడు.

ఇతని తండ్రిపేరు తులజాజీ (తుక్కోజి). ఏకోజీకి బాబాసాహెబ్ అను నామాంతరం కూడా ఉంది. ఇతని రచనలు మనకు రెండు లభిస్తున్నాయి. 1) ద్విపద రామాయణం 2) విఘ్నేశ్వర కల్యాణము. ఇతడు తెలుగు, సంస్కృతం, తమిళ కన్నడాదిభాషలు తెలిసిన కవి (రాజు) కనుక ఇతడు పై గ్రంథాలు వ్రాయటం విశేషంకాదు. ఇతని రామాయణం వాల్మీకి రచనకు చాల వరకు అనువాదమని చెప్పవచ్చును. కాని కొన్ని అవాల్మీకాంశములు కూడ గలవు. రామాయణ కథ తెలియని వారుండరు కనుక దాన్ని వదిలివేసి విఘ్నేశ్వర కల్యాణకథను గూర్చి ముచ్చటిస్తున్నాను.

కథా సారాంశం

తుళజ మహారాజుచేత నిర్మింపబడిన మహాదేవపట్టణంలో ప్రసన్న ధవళ వరాహస్వామి దేవాలయం ఉంది. అక్కడికి నారదుడు వచ్చి, వ్యాసునితో ఇలా అన్నాడు. " ఓ మునీంద్రా భూలోకములో తపోయోగ్యమైన స్థలం మహాదేవ పట్టణమే అని భావిస్తున్నాను" అన్నాడు. అందుకు అంగీకరించి, వ్యాసుడు అచట మహాభారతం వ్రాయసంకల్పించి విఘ్నేశ్వరుని ప్రార్థించెను. విఘ్నేశ్వరుడు వచ్చాడు. తరువాత వ్యాసుడు సరస్వతిని ధ్యానించాడు. ఆమె తానొక్కతే కాక "సిద్ధి, బుద్ధి"యనే ఇద్దరు కన్యలతో నచ్చటికి వచ్చింది. అటు తర్వాత వ్యాసుడు విఘ్నేశ్వరుని భారతం లిఖించటం కోసం నియోగించాడు కాని విఘ్నేశ్వరుడు "గ్రాసము లేని కొలువు చెయ్య" నని చెప్పాడు కారణ మడగ్గా అతడు సిద్ధి, బుద్ధి కన్యల నిచ్చి తనకు పెండ్లిచేస్తేనే తప్ప భారతం వ్రాయనని పట్టుపట్టెను. వెంటనే వ్యాసమునీంద్రుడు లక్ష్మీనారాయణులను, గౌరీశంకరులను, బ్రహ్మను అక్కడికి రప్పించి, ఆజ్ఞ తీసుకొని, వారిని మహాదేవపట్టణానికి రప్పించి సుముహూర్తమున సిద్ధి బుద్ధి - వినాయకులకు పెండ్లిగావించెను. ఇంద్రాదిదేవతలు పుష్పవర్షము కురిపించగా బ్రహ్మ పౌరోహిత్యం చేశాడు. విఘ్నేశ్వరుడు భారతం లిఖించాడు వ్యాసు డానందించాడు.

ఈ విధంగా సుఖాంతమైన విఘ్నేశ్వర కల్యాణ నామక నాటక రచన గావించినా డీకవి. ఇతడు సరససాహిత్య లక్షణ చక్రవర్తి, సంగీత సాహిత్య నాట్య ప్రియుడు. తెలుగులో రచన చేసిన మరాఠికవి. వీరి వంశములో ఇటువంటివాడు మరొకడు లేడని చెప్పవచ్చును.

'విఘ్నేశ్వర కల్యాణ' యక్షగానము లఘుకృతి అయినను గుణోత్తరము. తంజావూరి సరస్వతీ మహల్ గ్రంథాలయమందలి తాళపత్ర ప్రతికి మైక్రోఫిల్మ్ ఆం.ప్ర ప్రాచ్యలిఖిత గ్రంథాలయం పరిశోధనాలయంలో నిక్షేపించబడి వుంది. ముద్రించబడనున్నది. ఇది అవశ్యం అందరూ చదివి అనందించ తగ్గ సద్గ్రంథం.

విఘ్నేశ్వర కల్యాణము – మైక్రోఫిల్మ్. నెం. 19. APGOML & R.I

సామవేదః, తదీయ ఛాందోగ్యోపనిషత్ స్వరూప - నిరూపణమ్

శ్రీ. డి. కె. శ్రీనివాసాచార్యః
ఎం.ఓ.ఎల్.

''వేదో ధర్మమూలమ్'' ఇతి వదతా భగవతా గౌతమేన అఖిలస్య వేదస్య ధర్మమూలత్వ ముపన్యస్తమ్। యతః సర్వేషాం ధర్మాణాం వేదమూలత్వ మాపాదయితుం ప్రయతంతే తద్ధర్మ ప్రవర్తకాః। ధర్మపద మితరేషాం పురుషార్థానా ముపలక్షణమ్। వేదే తేషాం కార్త్స్న్యేన ప్రతిపాదితత్వాత్।

''నహివేదః పురుషనిర్మితః।''

వేదస్యాఽధ్యయనం సర్వం గుర్వధ్యయన పూర్వకమ్।
వేదాధ్యయన సామాన్యాదధునాధ్యయనం యథా॥
ఇత్యాదినా వేదా పౌరుషేయత్వస్య సాధితత్వాత్।
అతఏవ సర్వదా సర్వథా ఉపాదేయో భవతి వేదః
ధర్మమూలకత్వాత్ అపౌరుషేయత్వాచ్చ।

విద్యంతే ధర్మాదయః పురుషార్థాయేస్తే వేదాః ఇతి బహ్వృక్ప్రాతిశాఖ్యమ్। సాయణస్తు ''అపౌరుషేయం వాక్యం వేదః'' ఇత్యాహ।ఇష్టప్రాప్త్యనిష్ట పరిహారయోరలౌకికముపాయం యో వేదయతి సవేద ఇతి భాష్యభూమికాయాముక్తమ్। తత్రప్ర మాణమపి తత్రైవోక్తమ్।

''ప్రత్యక్షేణానుమిత్యా వా యస్తూపాయో న విద్యతే।
ఏనం విదంతి వేదేన తస్మాద్వేదస్య వేదతా॥''

ఆమ్నాయః, ఆగమః, శ్రుతిః, వేదః, ఇతిసర్వేశబ్దాః పర్యాయాః। సోఽయం వేదస్త్రయీతి పదేనాఽపి వ్యవహ్రియతె। వేదరచనా యాస్త్రి ప్రకారకత్వేన త్రయీతి కథ్యతే। యాఖలు రచనా పద్యమయీ ''సా ఋక్'' యాగద్యమయీ ''సా యజుః'' యాపునః సమగ్రా

గానమయీ రచనా సా "సామేతి'' కథ్యతే। తదుక్తం జైమినినా" "తేషామృగ్ యత్రార్థవశేన పాదవ్యవస్థా, గీతిషు సామాఖ్యా, శేషేయజుః శబ్దః'' ఇతి।

ద్వితీయాధ్యాయే ప్రథమపాదే 32-33.34 సూ.

తథాపి భగవతా పతంజలినా "చత్వారోవేదాః సాంగాః సరహస్యాః ఇతి పస్పశాహ్నికే స్పష్ట ముక్తమ్।

ఋగ్వేదః, యజుర్వేదః, సామవేదః, అథర్వవేదః ఇతి చత్వారోవేదాః
"చత్వారోవేదాః సాంగాః సోపనిషదః సేతిహాసాః" ఇతి గాయత్ర్యుపనిషత్

ఏతేన ఏవమాదిభిర్బహుభిః ప్రమాణైశ్చత్వారో వేదాఇతి నిశ్చీయతే। వేద చతుష్టయే తృతీయో భవతి సామవేదః। యజ్ఞే చత్వారో ఋత్విజోభవంతి. తే. 1 హోతా 2. అధ్వర్యుః 3. ఉద్గాతా. 4. బ్రహ్మా।

1 హోతా:- (ఆహ్వానకర్తా!) సహి యజ్ఞావసరే ప్రకాంత దేవతానాంస్తుతా తత్సంబంధ మంత్రాన్ ఉచ్చారయన్ దేవతా ఆహ్వయతి। తదర్థమేవ సంకలితా మంత్రాః స్తుతిరూపతయా ఋచః సామాఖ్యాతా, తేషాం ఋచాం సంగ్రహఏవ ఋగ్వేదః।

2 అధ్వర్యుః- అధ్వర్యుః విధివద్యజ్ఞం సంపాదయతి। తత్ర పఠనీయాః మంత్రా యజూంషి, తత్సంగ్రహో యజుర్వేదః।

3 ఉద్గాతా:- ఉచ్చస్వరేణ గానకర్త్రాసః యజ్ఞే స్వర బద్ధాన్మంత్రానుచ్చైర్గాయతి, తదపేక్షిత మంత్రరాశి రథర్వవేద ఇతి ఉచ్యతే।

అతో హేతోః సామవేదస్య గాన ప్రచురతాం సుస్పష్టం జ్ఞాతుం శక్నుమః।

విదితమేవ సర్వేషాం సామవేదస్యాస్య సహస్రశాఖాః సంతీతి। కింతు కౌథుమ, రాణాయనీయాఖ్యం శాఖాద్వయ మిదానీ ముపలభ్యతే। అనయో రుభయో శ్శాఖయో రల్పయాసేవ పాఠభేదో దృశ్యతే। రాణాయనీయ పాఠః సాయణాచార్య భాష్య సంవలితః భరత వర్షేఽపి ప్రకాశితేతి జ్ఞాయతే। సంస్కృత వైదిక వాఙ్మయగ్రంథ పరిశీలనేన తథాఽపి సోఽయంగ్రంథః కుత్రలభ్యతే? కస్మిన్ సమయే భూమండల మలంచకారేతి శంకా నాత్యంతమాలోచనీయా భవతి।

"భాగ్యనగరే ప్రభుత్వ ప్రాచ్యలిఖిత గ్రంథాలయం-పరిశోధనాలయం." ఇతి నామ్నా స్థితేన గ్రంథాలయేన "సామవేద రాణాయనీయశాఖా సముపలబ్ధా। తత్ర రాణాయనీయ శాఖా సంహితా భాగః ముద్రణ దశా ముపేత్య అచిరేణ కాలేన లభేద్గ్రంథాకృతిమ్। సామవేదోద్విధా విభజ్యతే। పూర్వార్చికమ్- ఉత్తరార్చికంచ। పూర్వార్చిక మేవ ఛందః। ఛందసీ, ఛందసికా చేతి త్రిభిరపినామభిః వ్యవహ్రియతే।

పూర్వార్చికే భాగ చతుష్టయం దరీదృశ్యతే। ప్రథమంతు అగ్నేయ పర్వ, ద్వితీయం ఐంద్రపర్వ, తృతీయం పవమాన పర్వ, తురీయం ఆరణ్యకపర్వ, ఇతి క్రమజ్ఞాన మవశ్య మాశ్రయణీయమ్ ।

ఉత్తరార్చికంతు అనుష్ఠాన నిర్దేశకం భవతి । సామవేద రాణాయనీయ శాఖాయాం సంతి బహవో విభాగాః ।

ఏవం రేఖామాత్రతయా నిరూపితం భవతి సందర్భోచిత సామవేద స్వరూపమ్।

ప్రాయశః వేదస్య ద్వౌభాగౌ, మంత్రభాగో-బ్రాహ్మణ భాగశ్చ। ఉభయోర్వేద శబ్దార్థత్వమ్। మంత్రభాగే మంత్రాః సమామ్నాతాః బ్రాహ్మణభాగే తదితి కర్తవ్యతాదికమ్। సకల వేదసాధారణతయా సామవేదేఽప్యేతయోః సత్తా స్థిరైవ। తయోర్మంత్రభాగే-ఆర్చికో-గానం చేతి ద్వౌభాగౌ। ఇతి సామవేద గ్రంథపరిశీలనేన అవగమ్యతే ।

సామవేదీయోపనిషత్సు ఛాందోగ్యోపనిషత్స్వర రూప నిరూపణ మవశిష్టం భవతి పరిశీలన పథి। మార్గేఽస్మిన్ ఉపనిషచ్ఛబ్ద పరిచయోప్యావశ్యక ఇతి మత్వా తచ్ఛబ్ద వివరణ మత్ర కథయామి। వేదాంతా - ఉపనిషద ఇత్యాఖ్యాయంతే। ఉపనిషచ్ఛబ్దస్య ఉపసమీపే, నిషదన మవస్థాన మిత్యవయవార్థః। సచాదావేవ ఏకాంతావస్థాన రూపే ఽర్థే రూఢః। పార మార్థికతత్వ రూపార్థ లక్షకో ఽభూత్। యజ్ఞక్రియా విషయే యథా బ్రాహ్మణ గ్రంథాః తథైవాధ్యాత్మ విద్యా విషయే ఽమీ ఉపనిషద్గ్రంథాః పరమ ప్రమాణ సాధకాః అభూవన్।

సామవేదీయా ఉపనిషదః సర్వా అధ్యాత్మ విద్యా ప్రతిపాదకత్వేనోన్నయ మానైః సామమంత్రైః సమారభ్యంతే।

తత్రసామవేదీయ ఛాందోగ్యోపనిషత్ శరీరతః కించిదివ హీయమానో ఽపి విషయతో బృహదారణ్య కాదహీయ మానా దృశ్యతే। సైషాఛాందోగ్యోపనిషత్, బృహదారణ్యకోప

నిషత్ ఇవ విప్రకీర్ణతయా స్థితై ర్వివిధై ర్భాగైః సంఘటితేతి తద్ఘటితానా మప్యధ్యాయానాం పరస్పర నిరపేక్షత్వాత్ తత్తదధ్యాయానా మంతే సంయోజితానాం పరిశిష్ట భాగానాం తత్తదధ్యాయోప వర్ణిత విషయ సంబంధ రహిత తత్వాచ్చావ ధార్యతే। ఏతద్విషయ సంప్రత్యయ సంపాదనే ఉపకరోఽత్యత్యంతం వైదిక వాఙ్మయ చరితమ్।

ఏతచ్ఛాందోగ్యోపనిషది అష్టాధ్యాయాః సంతి। ప్రాథమికే ఽధ్యాయ ద్వయే - సామాన్యతః సామ్నః తదంగ భూతస్యోక్తస్యచ స్వరూప విమర్శః క్రియతే। ద్వితీయాధ్యాయే వివిధై ర్విషయైః సహ ప్రణవాక్షరస్యోత్పత్తిః। ధర్మస్కంధస్య త్రైవిధ్యం, బ్రహ్మచారి గృహస్థ ప్రభేదేనా శ్రమాణాం త్రైవిధ్యం చ ప్రతిపాద్యతే। అత్ర ఆశ్రమాణాం త్రివిధత్వ కథనాత్ చతుర్థస్య సన్యాసా శ్రమస్య పశ్చాత్కాల కల్పితత్వ మవధార్యతే।

తృతీయాధ్యాయే — బ్రహ్మణః ఆదిత్యత్వం ప్రత్యక్షస్యాదిత్యస్య తదుత్పన్నత్వంచాభిహితమ్। తత్ర పూర్ణాత్మకం బ్రహ్మపూర్ణ రూపేణైవ మనుష్యాణాం హృదయేషు తిష్ఠతేతి ప్రోక్త్వా బ్రహ్మాధిగమో పాయికః పంథాః, జీవాత్మ పరమాత్మనోరభేదశ్చ సమ్యఙ్ని రూపితే భవతః। అంతతః ఋగ్వేదోపదిష్టస్య మనుస్మృత్యుప వర్ణితస్యచ జగత్సృష్టి సిద్ధాంతస్య మిథః సామరస్య సంపాదకం కిమప్యుపాఖ్యానం వర్ణయన్నే తదధ్యాయో విరమతి।

చతుర్థాధ్యాయే వాయు ప్రాణాది భౌతిక వస్తూని విచార్య తేషాం బ్రహ్మత్వం ప్రతిపాద్య — మరణానంతర మాత్మనో బ్రహ్మత్వా వాప్తిక్రమః సుష్ఠుసూచితః।

పూర్వార్ధేతు పంచమాధ్యాయస్య బృహదారణ్యక షష్ఠాధ్యాయోపవర్ణితా ఏవ విషయాః ప్రతిపాద్యంతే। సోఽయమంశః పునర్జన్మ విషయకం వృత్తాంతం ప్రస్తువన్నత్యంతమవధేయః।

ఏతదుత్తరార్ధే — ద్వైతాత్మకస్య జగతః ప్రాతిభాసికత్వ మిదం ప్రథమ తయోపవర్ణితం దృశ్యతే। అతః అంశోఽప్యయం అనుస్మరణీయః। షష్ఠాధ్యాయే - అగ్రేస్థితం సదాత్మకం వస్తుస్వేచ్ఛయా స్వస్మాదేవతేజ స్సలిలాన్న రూపం త్రివిధం మూలతత్వ మసృక్షత్। తదిదం సదాత్మకం వస్తు జీవాత్మ రూపేణ తేజస్సలిలాన్నాభిధాని మూలతత్వాన్యనుప్రవిశ్య ప్రత్యేకం మూల తత్వాంశ త్రయ ఘటితం త్రివృదాత్మకం వివిధం వికారజాతం వ్యాకరోతు। పరంతు సర్వమిదం వికారజాతం కేవలం నామధేయం సదిత్యేవ సత్యం తదేవాత్మా తత్వమసీత్యామ్నాయతే।

సప్తమేఽధ్యాయే — నామోపాసనాతః సమారభ్య భూమోపాసనాంతాః బ్రహ్మోపాసనాయాః క్రమికాః షోడశ ప్రకారాః ప్రతిపాదితాః। అత్ర భూమానామ సర్వాత్మకః సర్వాంతర్యామీ చ పరమాత్మైవ।

అష్టమాధ్యాయస్య పూర్వార్ధే ఆత్మానమంతర్యామిణం విశ్వ వ్యాపినంచోక్త్వా పశ్చాత్ తదధిగమోపాయో విచారితః।

తస్యోత్తరార్ధే — భౌతికం, శరీరం, స్వప్నం, సుషుప్తిం, చాశ్రిత్య అవస్థాత్రయ మనుభవత ఆత్మనో దృష్టాంతేన అసత్యాత్ సత్యస్యాత్మనో భేదః ప్రతిపాదితః। తత్ర సుషుప్త్యవస్థాగత ఆత్మైవ సత్యః।

ఏవ మష్టాధ్యాయీ ఛాందోగ్యోపనిషత్ సామవేద విషయ సంబంధతయా వైదిక వాఙ్మయ పరిశోధకానాం కర దీపికా కృతిం ప్రాప్నోతీతి విస్తరేణాలమితి।

ఆకర గ్రంథాః

1. పతంజలి మహాభాష్యమ్.
2. జైమిని సూత్రాణి
3. గాయత్ర్యుపనిషత్
4. ఛందోగ్యోపనిషత్
5. సంస్కృత సాహిత్యేతిహాసః
6. వైదిక వాఙ్మయ చరిత్రమ్.



కావ్యకంఠ శ్రీ వాసిష్ఠ గణపతిముని విరచిత

రాష్ట్ర నిబంధనమ్

పరిచయకర్త:

శ్రీ డి. కె. శ్రీనివాసాచార్యులు

ఎం. ఓ. ఎల్.

(గత సంచిక తరువాయి)

అయిదవ అధ్యాయము

నాల్గవ అధ్యాయంలో వంశక్రమానుగత రాజ్యాధికారమును తెలియజేసిన తర్వాత 'అధికారియైన వాడికి ఎలాంటి అంగబలం,ఎటువంటి కార్యనిర్వహణ రూపొందించాలి? రాజ్యాంగ తంత్రం ఎలానిర్వహించాలి?'యన్నది పంచమాధ్యాయంలో వివరించబడింది 'అసలుఎన్నుకున్న ప్రభుత్వం వారి విధులేమిటి?' అన్న చర్చలో ప్రభుత్వకృత్యములు శాసనికము, కార్య నిర్వహణము, న్యాయ నిర్వహణము, సాంగ్రామిక నిర్వహణముఅని నాలుగు విభాగాలుగా, విభజించబడినవి. శాసననియమాలుచేసే అధికారాలు రాజుకు మంత్రిమండలికి ఉంటవి. కార్యనిర్వహణము మంత్రిమండలి చూస్తుంది. న్యాయనిర్వహణము రాజకులము చూస్తుంది. సాంగ్రామికము రాజుగారే చూస్తుంటారు.

అలా కార్యవిభజన చేసినతర్వాత రాజుకు అనుకూలముగా నలుగురు కార్యదర్శు లుంటారు. వారు క్రమంగా న్యాయశాఖ, సంధివిగ్రహశాఖ, రక్షణశాఖ, ఆంతరంగిక వ్యవహారాలను చూస్తుంటారు వీరే అమాత్యులుగాకూడా వ్యవహరిస్తుంటారు.

ప్రధానిచే సూచింపబడిన ప్రముఖవ్యక్తిని అమాత్యునిగా నియమిస్తారు. మంత్రిమండలికి ఎంత కాలవ్యవధి ఉంటుందో ఆ వ్యక్తికీ అంతే ఉంటుంది. రాజుగారు ఒక ప్రధాన రక్షక నాయకుణ్ణి నియమిస్తాడు యువరాజుండగా అతని నియామకం జరుగుతుంది. అతడు శస్త్ర విద్యాపారంగతుడై వుండాలి. అలాగే రాజు దండనాయకులలో ఒకరిని అధికారిగా నియమిస్తాడు.

ఆ నియమింపబడేవాణ్ణి దేశముఖ్యులనుండిగాని, కుల పుత్రులనుండిగాని గ్రహించవచ్చును. వీరందరికి కాలనియమము రాజుగారి యథేచ్ఛానుసారం వర్తిస్తుంది. అలాగే న్యాయాధికారులకు కూడా.

అనగా ఈ అధ్యాయములో రాజ్యాధికారాలు, అధికారులు, వారు నిర్వహించు పదవీ బాధ్యతలు, వారివారి కాలనియమాలు నిరూపించబడినాయి.

ఆరవ అధ్యాయము

శాసనాధికారాలు ఎవరెవరు ఎలా నిర్వర్తించాలనేది ఆరవ అధ్యాయంలో చెప్పబడింది.

ఆయాశాఖలకు సంబంధించిన విధానాలు ప్రముఖులచే పరిశీలింపబడి రాజుచే ఆమోదింపబడితేనే శాసనమగును. సాధారణంగా తీర్మానించింది వ్యక్తిగత తీర్మానము. సదస్యుల సమక్షాన చర్చించి సంస్కరించి మండలులలో తీర్మానించిన తీర్మానములకు అందరు బద్ధులైవుండాలి. కాలాతీతమైన విషయము అప్రతిషిద్ధము. న్యాయాధికారులు విధి విధానముగా (విధిగా) తమ అభిప్రాయ వ్యక్తీకరణకుముందే ప్రతివాదుల వాదనలను వినితీరాలి అవన్నీ విన్న తదుపరి తీర్మానించని యెడల తటస్థంగా వుండి రాజాంగీకారానికి పంపాలి. రాజు తిరస్కరించవచ్చు, అంగీకరించవచ్చు.

